## జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలు



కేక్ కట్‌చేసి, ఒకరికొకరు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

జన్నారం, జూన్ 6 : బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట శుక్రవారం పార్టీ మండలాధ్యక్షుడు గుర్ర రాజారాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి, ఒకరికొకరు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ మాదాడి సరోజన, మాజీ సర్పంచ్ జక్కు భూమేశ్, జాడీ గంగాధర్, కోఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, ఫజల్‌ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి సిటిమల భరత్ కుమార్, ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్, ప్రసాద్ నేత, వీ నర్సాగౌడ్, అల్లం నరేశ్, సత్యం, నర్సింహులు, జునుగూరి మల్లయ్య, దుమల్ల ఎల్లాయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం



క్రికెట్ టోర్నీ ప్రారంభిస్తున్న సూరం రవీందర్ రెడ్డి

తాండూర్, జూన్ 6 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని మాజీ ఎంపీటీసీ సూరం రవీందర్‌రెడ్డి అన్నారు. ఎంసీసీ క్లబ్ ఆధ్వర్యంలో మాదారం టౌన్‌షిప్ లాల్ బహుదూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని శుక్రవారం ఆయన ప్రారంభించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, స్నేహపూర్వక వాతావరణంలో టోర్నీ కొనసాగాలన్నారు. ఈ టోర్నీలో 15 జట్లు పాల్గొంటున్నాయని నిర్వాహకులు తెలిపారు. మొదటి రోజు మాదారం, గోలేటి జట్ల మధ్య పోటీలు నిర్వహించారు. నాయకులు బయ్య మొగిలి, సూరం దామోదర్‌రెడ్డి, కాపర్తి సుభాష్, పుట్ట శ్రీనివాస్, కుష్నపల్లి లక్ష్మణ్, గొర్లపల్లి బానేష్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

Before the motor Accident claims
TRIBUNAL CUM-SIXTH ADDL.
DISTRICT JUDGE AT GODAVARIKHANI
M.V. OP No 2 on 2021
Between:
BonkuriAshok ....petitioner
AND
Valiuddin S.k and others ....Respondents
Respondent No.1 S.K.valiuddin S/o, Khasim Pasha, aged: 38yrs Occ: Driver of lorry, B NO AP36TB3456 R/o: Gandhinagar, CCC Naspur, Dist. Mancherial (Driver of injured vehicle)
Take notice that in the above case the petitioners are filed against you and others for recovery of money on compensation in the accident case, several times summons were issued to you but you have failed to receive the same. This case was posted on Dt 10-6-2025 for your appearance.on the day you have appearance. In Person at 11.00 am Before The Hon'ble Court. Otherwise, the case will be decided Exparte.
Signed
Sd/- G. Narayana, Advocate
for the petitioners, Godavarikhani. Cell: 93465 32300

నమస్తే తెలంగాణ
CLASSIFIED
BUSINESS OFFER
★ మీ ఇంటి వద్ద ఉండే రోజుకు 2 గం|| చేతివ్రాత ద్వారా నెలకు 10 వేల నుండి 15 వేల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. Ph: 63044 84084.
NTK-000

CHANGE OF NAME
I, SURESH CORI S/o. SEETHARAM CORI, Conveyor Operator, Employee Code No. 0295956, shall henceforth be known as SURESH KORI S/o. SEETHARAM KORI.
Rebbena 19-04-2025

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్‌లో ప్రకటన ఇవ్వండి
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
పెద్దపల్లి: 91827 77671, 91827 77677

# ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

- మంచిర్యాల డీఈవో యాదయ్య
- లక్ష్మీపూర్ ఉపాధ్యాయుడిపై అధికారికి ఫిర్యాదు
- 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' ప్రారంభం



భీమిని : మాట్లాడుతున్న డీఈవో యాదయ్య



తాండూర్ : విద్యార్థులకు దుస్తులు అందిస్తున్న హెచ్‌ఎం శ్రీరాములు

భీమిని, జూన్ 6 : బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రైవేటు పాఠశాలలకు పంపించి డబ్బు వృథా చేసుకోవద్దని మంచిర్యాల డీఈవో యాదయ్య పేర్కొన్నారు. భీమిని జడ్పీ పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట సమావేశంలో పాల్గొని, మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదేళ్లు నిండిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా అంగన్‌వాడీ టీచర్లు కృషి చేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. వికలాంగులు, మానసిక వికలాంగులైన విద్యార్థుల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులున్నాయని పేర్కొన్నారు. కాగా, లక్ష్మీపూర్ పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీకాంత్‌పై అదే గ్రామానికి చెందిన కామెర చిన్న మల్లేశ్ డీఈవోకు ఫిర్యాదు చేశాడు. పాఠశాలకు వచ్చినప్పటి నుంచి మొబైల్ ఫోన్‌తో కాలయాపన చేస్తున్నాడనరి, బోధన సరిగా లేదని పేర్కొన్నారు. వడాలలో బడిబాట ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగామోహన్, ఎంఈవో కృష్ణమూర్తి, ప్రధానోపాధ్యాయులు వెంకటస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేమనపల్లి, జూన్ 6 : వేమనపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో ఎంఈవో శ్రీధర్‌రెడ్డి అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు, ఏఏపీసీ మెంబర్లు పాల్గొన్నారు.

దహెగాం, జూన్ 6 : మండలంలో శుక్రవారం బాడిబాట నిర్వహించినట్లు ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ సభ్యులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

తాండూర్, జూన్ 6 : బారెపెల్లి పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులను హెచ్‌ఎం మాసాడి శ్రీరాములు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీశ్‌కుమార్, మురళీధర్‌గౌడ్, అంగన్‌వాడీ టీచర్ కళావతి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లింగాపూర్, జూన్ 6 : మండలంలో చేపడుతున్న బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈవో శ్రీనివాస్ ఎంఆర్‌సీ సిబ్బందికి సూచించారు. మండలంలోని వంజారిగూడా, లింగాపూర్ గ్రామాల్లో బడిబాట నిర్వహించారు. ఎంఈవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా నుంచి ఎంపీడీవో కార్యాలయం వదరకు ఆయా కూడళ్ల గుండా ర్యాలీ తీశారు. వంజారిగూడ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కైలా, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మందమర్రి రూరల్, జూన్ 6 : మందమర్రి మండలం పొన్నారం, వెంకటాపూర్ గ్రామాల్లో ఎంఈవో దత్తుమూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, కార్యదర్శి హరీశ్, అంగన్‌వాడీ టీచర్ సునీత, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం గౌరవాధ్యక్షుడు ఈద లింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

కన్నెపల్లి, జూన్ 6 : కన్నెపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ర్యాలీలు తీసి, పాఠశాలల్లోని సౌకర్యాలు, విద్య, మధ్యాహ్న భోజనం గురించి తల్లిదండ్రులకు వివరించారు.

కౌటాల, జూన్ 6 : కౌటాల మండలం గుడ్లబోరి గ్రామంలో ఎంఈవో గావుడే హన్మంతు ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ తీసి, పాఠశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేశారు. కార్యదర్శి భాస్కర్, హెచ్‌ఎం శివాజీ, మాజీ ఎంపీటీసీ వసంత్ రావు, సీఆర్పీ దేవన్న, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీమా అమలులో సింగరేణి ఆదర్శం

- సీఎండీ ఎన్ బలరాం



మణుగూరులో ప్రమాద బీమా చెల్లింపు చెక్కు అందిస్తున్న అధికారులు

శ్రీరాంపూర్, జూన్ 6 : సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా రూ.కోటి ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శమని సీఎండీ ఎన్ బలరాం పేర్కొన్నారు. మణుగూరుకు చెందిన ఈపీ ఆపరేటర్ మూల్‌చంద్ విశ్వకర్మ ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందగా, ఆయన సతీమణి హరిదేవి విశ్వకర్మకు శుక్రవారం కొత్తగూడెం హెడ్డాఫీసులో రూ.కోటి ప్రమాద బీమా చెక్కును సీఎండీ వర్చువల్‌గాఅందజేశారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జీఎంలతో ఆయన మాట్లాడారు. మణుగూరులో ప్రమాదంలో మృతి చెందిన మూల్‌చంద్ విశ్వకర్మకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కార్పొరేట్ శాలరీ అకౌంట్ ఉందని, ఈ నేపథ్యంలో ఆయన కుటుంబానికి రూ.కోటి బీమా వర్తించిందన్నారు. దేశంలో ఏ ఇతర రాష్ట్రాలు, ప్రభుత్వ సంస్థల్లో లేని విధంగా సింగరేణి సంస్థ తొలిసారిగా బ్యాంకులతో మాట్లాడి గరిష్టంగా రూ.1.25 కోట్ల ప్రమాద బీమా పథకాన్ని అమలు జరిపినట్లు తెలిపారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా రూ.40 లక్షల వరకు ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), పర్సనల్ కే వెంకటేశ్వర్లు, ఎస్‌బీఐ డీజీఎం సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) ఎస్‌డీఎం సుభానీ, జీఎం(ఐఆర్, పీఎం) కవితా నాయుడు, జీఎం(ఆర్సీ) నికోలస్, జీఎం(వెల్ఫేర్) జీవీ కిరణ్ కుమార్, హెచ్‌వోడీ (ఈఈ సెల్) ఏజేఎం మురళీధర్, గుర్తింపు, ప్రాతినిధ్య, అధికారుల సంఘం నాయకులు ఎస్వీ రమణ మూర్తి, ఎస్ పీతాంబరరావు, సునీల్ వర్మ పాల్గొన్నారు.

## సింగరేణి స్కూళ్లలో సీబీఎస్ఈ పెట్టాలి

శ్రీరాంపూర్, జూన్ 6 : సింగరేణి వ్యాప్తంగా కొనసాగిస్తున్న సంస్థ పాఠశాలల్లో సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ)ను అమలు చేయాలని టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం సీఎండీ ఎన్ బలరాంకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సిలబస్‌తో రామగుండం సెక్టార్-3 సింగరేణి పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు కోరుకునే పిల్లలకు స్క్రీనింగ్ పరీక్షలు పురోగతిలో ఉన్నాయన్నారు. ఇప్పటికే చదువుతున్న పిల్లల సంఖ్య అధికారికంగా వెల్లడించలేదని పేర్కొన్నారు. మొత్తం ఖాళీల సంఖ్య నర్సరీ నుంచి 9వ తరగతి వరకు 408గా చూపించారని, గుర్తించబడిన ఈ ఖాళీల కోసం సింగరేణి ఇతర పిల్లలతో 80:20 నిష్పత్తిలో భర్తీ చేయాలని కోరారు. సంస్థ పాఠశాలలో చదువుతున్న ప్రస్తుత పిల్లల్లో ఎక్కువ మంది సింగరేణేతరులేనని చెప్పారు. ప్రస్తుత విధానంలో అడ్మిషన్ ప్రక్రియ పూర్తయితే, పాఠశాలలో కార్మికుల పిల్లల శాతం 40 కంటే తక్కువగా ఉంటుందన్నారు. గత సంవత్సరం నుండి క్యారీ ఫార్వర్డ్ చేసిన అడ్మిషన్ల సంఖ్య ప్రస్తుత సంవత్సరం సీబీఎస్ఈ సిలబస్‌లో అడ్మిషన్ పొందాలనే ఉద్దేశంతో అసాధారణంగా పెరిగినట్లు కనిపిస్తున్నదని తెలిపారు. గత విద్యా సంవత్సరం వాస్తవ అడ్మిషన్లను తెలుసుకోవడానికి ఈ విషయంపై విచారణ జరిపించాలని కోరారు.

## సమగ్ర ఆరోగ్య శిబిరానికి స్పందన

మంచిర్యాల అర్బన్, జూన్ 6 : వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ నగర్‌లో శుక్రవారం నిర్వహించిన క్షయ, మధుమేహం, రక్తపోటు, హెచ్ఐవీ ఎయిడ్స్ తదితర వ్యాధుల నిర్ధారణ పరీక్షలతో సహా, ఉచిత చికిత్సకు సంబంధించిన సమగ్ర ఆరోగ్య శిబిరానికి స్పందన లభించింది. ప్రజలకు వైద్యులు ఆరోగ్య విద్య అందించారు. రెండు వారాలకు మించి దగ్గు ఉంటే క్షయగా అనుమానించి, తెమడ పరీక్షకు దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. 30 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ తమ రక్తపోటు మధుమేహాల స్థాయిని తెలుసుకునేందుకు పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. శిబిరంలో అవసరమైన వారికి ఎక్స్ రే తీయించేందుకు 102 వాహనంలో తీసుకెళ్లి, ప్రభుత్వ జనరల్ దవాఖానలో ఎక్స్ రే తీయించి, అదే వాహనంలో తీసుకొచ్చారు. వైద్యులు శివప్రతాప్, రామకృష్ణ, నిహారిక, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సీహెచ్‌వో రామమూర్తి, జిల్లా క్షయ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సురేందర్, దిశా జిల్లా డాట్ మేనేజర్ సంతోష్, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత, టీబీహెచ్ వీ స్వప్న, ఏఎన్ఎంలు దివ్య, పద్మ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్‌బీఎస్‌కే సిబ్బంది, హెచ్ఐవీ ఔట్రీచ్ వర్కర్లు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్‌కు విరాళం

దండేపల్లి, జూన్ 6 : దండేపల్లి మండలం కొర్విచెల్మ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీనియర్ సిటిజన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మోటపల్కుల సత్తయ్య శుక్రవారం రూ.10వేల విరాళం అందజేశారు. అధ్యక్షుడు సేపూరి శంకర్, మాజీ ఎంపీటీసీ మోటపల్కుల గట్టయ్య, మౌళి, బాలయ్య, నర్సయ్య, శంకరయ్య, జనార్దన్, రమేశ్ తదితరులున్నారు.

## యోగా దశాబ్ది ఉత్సవాలు

చెన్నూర్, జూన్ 6 : చెన్నూర్‌లో ఆయూష్ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాలు నిర్వహిస్తున్నారు. వారం నుంచి యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం పలు రాజకీయ పార్టీల నాయకులకు ఇన్‌స్ట్రక్టర్లు మోర్ల మధూకర్, గాదె రజిత అవగాహన కల్పించారు.

## నాణ్యమైన విత్తనాలతో దిగుబడులు

కోటపల్లి, జూన్ 6 : నాణ్యమైన విత్తనాలతోనే వ్యవసాయంలో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏడీవో బానోత్ ప్రసాద్ సూచించారు. కోటపల్లి మండలం సర్వాయిపేటలోని శ్రీమన్విత ట్రేడర్స్‌ను ఏవో సాయికృష్ణారెడ్డితో కలిసి తనిఖీ చేశారు. నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని సూచించారు. ఎరువులు, విత్తనాల దుకాణాల్లో కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని తెలిపారు.

## అటవీ అనుమతులు ఇప్పించాలి

కోటపల్లి, జూన్ 6 : కోటపల్లి మండలంలో నిలిచిపోయిన రోడ్లకు అటవీ అనుమతులు ఇప్పించడంతో పాటు, గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ మంత్రి సురేఖ, బీజేపీ మండల ఉపాధ్యక్షులు మంత్రి రామయ్య ఎంపీ డీకే అరుణకు వినతి పత్రం అందచేశారు. చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టాలని సూచించారు.

## రోస్టర్ ప్రకారమే ఉద్యోగోన్నతులు



మందమర్రి : రికార్డులను పరిశీలిస్తున్న కమిటీ సభ్యులు

మందమర్రి, జూన్ 6 : సింగరేణిలో రోస్టర్ ప్రకారమే అన్ని ఉద్యోగోన్నతులు కల్పిస్తున్నట్లు కార్పొరేట్ జీఎం ఎస్టీ చీఫ్ లైజన్ ఆఫీసర్ వీ కృష్ణయ్య అన్నారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయాన్ని శుక్రవారం కార్పొరేట్ ఎస్టీ రోస్టర్ పరిశీలన కమిటీ సభ్యులు సందర్శించారు. ఏరియాలో జరిగిన ఉద్యోగోన్నతుల రికార్డులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుకు కృష్ణయ్యకు ఏరియా జీఎం జీ దేవేందర్ పుష్పగుచ్ఛం అందించి, స్వాగతం పలికారు. ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీవైఎస్ఈ లైజన్ ఆఫీసర్ జీ బాబు, సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఏ భాస్కర్‌రావు, ప్రధాన కార్యదర్శి బీ నాగేశ్వర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డీ పంతుల, డీవైపీఎం సత్యబోస్, ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

రెబ్బెన, జూన్ 6 : ఎస్టీ రోస్టర్ రిజిస్టర్ వెరిఫికేషన్ కార్పొరేట్ కమిటీ సభ్యులు బెల్లంపల్లి ఏరియాలో పర్యటించారు. ఎస్టీ ఉద్యోగుల రోస్టర్‌ను కార్పొరేట్ చీఫ్ లైజన్ అధికారి వీ కృష్ణయ్య తనిఖీ చేశారు. ఎస్టీ ఉద్యోగుల ఖాళీల భర్తీ, ఉద్యోగోన్నతులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. జీఎం విజయభాస్కర్‌రెడ్డి కమిటీ సభ్యులకు ఘన స్వాగతం పలికి, పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం జీఎం కార్యాలయ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఎస్వోటూ జీఎం రాజమల్లు, కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ ఏ భాస్కర్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ డీ పంతుల, జనరల్ సెక్రటరి బీ నాగేశ్వర్‌రావు, ఏరియా లైజన్ అధికారి శ్రీరాములు, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ అర్చన, ఏరియా ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్టీపీపీలో ఎస్సీ లైజన్ అధికారుల పర్యటన

జైపూర్, జూన్ 6 : జైపూర్ ఎస్టీపీపీలో శుక్రవారం ఎస్సీ లైజన్ అధికారుల బృందం (మణుగూరు ఏరియా జీఎం రాంచందర్, ప్రెసిడెంట్ రాజేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్, జనరల్ సెక్రటరీ నాగేశ్వర్ రావు) పర్యటించింది. ఈడీ చిరంజీవి, జీఎం శ్రీనివాసులు పుష్పగుచ్ఛాలు అందించి, స్వాగతం పలికారు. కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించారు. రిక్రూట్‌మెంట్, ప్రమోషన్ పాలసీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయాలని తెలిపారు. ఎస్సీ ఉద్యోగుల వివరాలు తెలుసుకోవడం, రిజిస్టర్లను పరిశీలించారు. బృందం జాయింట్ సెక్రటరీ తిరుపతి, ఎస్టీపీపీ ఎస్సీ లైజనింగ్ అధికారి పులి సురేశ్, డీజీఎం సివిల్ అజాజుల్లాఖాన్, డీజీఎం అజ్మీరా తుకారాం తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి మృతిపై సంతాపం

కోటపల్లి, జూన్ 6 : భీమారం పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి మృతిపై కోటపల్లి మండల అధికారులు, కార్యదర్శులు సంతాపం తెలిపారు. కార్యదర్శుల సమావేశానికి ముందుగా కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి, మౌనం పాటించారు. ఎంపీడీవో లక్ష్మయ్య, ఏపీవో వెంకటేశ్వర్లు, కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాదంపెల్లి విద్యార్థుల ప్రతిభ

జన్నారం, జూన్ 6 : బాదంపెల్లి ప్రభుత్వ పాఠశాల 8వ తరగతికి చెందిన 9 మంది విద్యార్థులు ఎన్ఎంఎంఎస్‌కు ఎంపికై, జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఏంఈవో విజయ్‌కుమార్, హెచ్‌ఎం జాడి ప్రభాకర్ తెలిపారు. ఎంపికైన ప్రతీ విద్యార్థికి ఏడాదికి రూ.12 వేల చొప్పున 4 ఏళ్లపాటు స్కాలర్‌షిప్ అందించనున్నట్లు పేర్కొన్నారు. వీరిని ఉపాధ్యాయులు, ఏఏపీసీ చైర్మన్ స్వప్న అభినందించారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

తాండూర్, జూన్ 6 : బెల్లంపల్లి కేవీకే శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా ద్వారకాపూర్‌లో శుక్రవారం రైతులకు అవగాహన నిర్వహించారు. శాస్త్రవేత్తలు స్రవంతి, నగరాజు, బెల్లంపల్లి ఏడీఏ రాజనరేందర్ వివరించారు. మండల వ్యవసాయ అధికారి సుష్మ, ఏఈవో శంకర్, రైతులు పాల్గొన్నారు.

## కవ్వాల్ అడవుల్లో న్యాయవాదుల సందర్శన



మల్యాల వాచ్‌టవర్ వద్ద ప్రభుత్వ న్యాయవాదుల బృందం

జన్నారం, జూన్ 6 : కవ్వాల్ టైగర్ రిజర్వ్‌డ్ జన్నారం, తాళ్లపేట రేంజ్ అడవులను రాష్ట్ర హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదులు మహేశ్‌రాజుతో పాటుగా 12 మంది బృందం సభ్యులు శుక్రవారం సందర్శించారు. ఉదయం జంగల్ సఫారీలో గోండ్‌గూడ గేట్ నంబర్-1 నుంచి జన్నారం ఇన్‌చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావుతో కలసి అడవుల్లోకి బయల్దేరారు. గోండుగూడ వాచ్‌టవర్, బైసన్‌కుంట, నీల్‌గాయి కుంట, మల్యాల వాచ్‌టవర్, సోలార్ పంపులను పరిశీలించారు. మల్యాల వాచ్‌టవర్‌పైకి ఎక్కి, అడవుల అందాలు తిలకించారు. వన్యప్రాణులు, పక్షులను తమ కెమెరాల్లో బంధించుకున్నారు. ఇక్కడి అడవులు ఎంతో ఆహ్లాదం పంచుతున్నాయని వారు తెలిపారు. వసతులు కల్పించిన ఎఫ్ఆర్వో సుష్మారావు, డీఆర్వో మమత, ఎఫ్‌బీవోను అభినందించారు.

## సదస్సుల ద్వారా సమస్యల పరిష్కారం

నెన్నెల, జూన్ 6 : భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారమవుతాని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మండలంలోని జెండావెంకటాపూర్, నార్వాయిపేట గ్రామాల్లో ఆయన పాల్గొని రైతులకు భూ సమస్యలపై వివరించారు. గ్రామా స్థాయిలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. యాజమానులు అందించే ప్రతీ దరఖాస్తు పరిశీలించి, న్యాయం చేస్తామన్నారు. సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కారమయేలా అధికారులు రికార్డులు సరిచూస్తారని తెలిపారు. భూమి అమ్మకాలుచేసే ముందు సర్వే మ్యాప్ తప్పకుండా ఉండాలని, లేకుడా రిజిస్ట్రేషన్ చేయరాదన్నారు. గ్రామాల్లో నీటి సమస్య లేకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటింటికీ నల్లా కనెక్షన్లు ఏర్పాటు చేసి, మిషన్ భగీరథ నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మైలారంలో రేషన్ దుకాణం తనిఖీ చేశారు. తహసీల్దార్ మహేంద్రనాథ్, డీటీ ప్రకాశ్, ఆర్ఐ సులోచన ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

రెబ్బెన, జూన్ 6 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఎం డేవిడ్ అన్నారు. రెబ్బెన మండలం ఎడవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. రైతుల నుంచి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు, తేమ శాతం తక్కువగా ఉన్న వడ్ల వెంటనే తూకం వేసి, కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలిస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ సూర్యప్రకాశ్‌రావు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ టౌన్, జూన్ 6 : భూ భారతి ద్వారా భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని అదనపు కలెక్టర్ అన్నారు. సింగారావుపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సును సందర్శించి, దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. తహసీల్దార్ రియాజ్ అలీ, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## మహా ర్యాలీ విజయవంతం చేయాలి

తిర్యాణి, జూన్ 6 : టైగర్ జోన్‌కు వ్యతిరేకంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో శనివారం చేపట్టనున్న మహా ర్యాలీని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివాసులు, సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డివిజన్ అధ్యక్షుడు జీ సుభాష్ శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. జాతి మనుగడ కోసం ఉద్యమాలు చేయక తప్పదని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టైగర్ జోన్‌గా ప్రకటించడం వల్ల మానవమనుగడకే ముప్పుపొంచి ఉందని పేర్కొన్నారు.

## తడి, పొడి చెత్త నిర్వహనపై అవగాహన

లక్షెట్టిపేట, జూన్ 6 : మున్సిపాలిటీ పరిధి ఇటిక్యాలలో వంద రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ ఆదేశాల మేరకు స్వచ్ఛ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు తడి, పొడి చెత్త, మురుగు కాలువలు, నాలాలపై అవగాహన కల్పించారు. శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్, నరేశ్, ఎంఎల్ఎస్ ఆపరేటర్ అక్కల వినోద్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువులో ట్రాక్టర్ పడి ఒకరి మృతి

చెన్నూర్ రూరల్, జూన్ 6 : గంగారం గ్రామంలో ట్రాక్టర్‌తో పంట చేను దున్నుతుండగా, ప్రమాదవశాత్తు చెరువులో పడి కామెర తిరుపతి (45) మృతి చెందాడని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మంథని మండలం దుబ్బపల్లి గ్రామానికి చెందిన తిరుపతి తన అత్తగారి గ్రామమైన చెన్నూర్ మండలం గంగారం గ్రామానికి నెల రోజుల క్రితం వచ్చి ఇక్కడే ఉంటున్నాడు. తిరుపతి ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శుక్రవారం తన బంధువుల చేను దున్నుతూ.. ట్రాక్టర్ రివర్స్‌లో ఒడ్డుపైకి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న చేపల చెరువులో పడిపోయినది. తిరుపతి అక్కడిక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలున్నారు. కాగా, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బావిలో పడి వృద్ధురాలు..

లక్షెట్టిపేట, జూన్ 6 : లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధి గంపలపల్లిలో గురువారం రాత్రి రాయపట్నానికి చెందిన బొప్పు శంకరవ్వ (69) ప్రమాదవశాత్తు బావిలో పడి మృతిచెందినట్లు ఎస్ఐ గోపతి సురేశ్ తెలిపారు. శంకరవ్వ తన మనుమడి వివాహం సందర్భంగా 4న గంపలపల్లికి వచ్చింది. తిరిగి గురువారం రాత్రి రాయపట్నం వెళ్లానని చెప్పి, బయల్దేరింది. కానీ ఇంటికి చేరుకోలేదు. దీంతో కుటుంబ సభ్యులు తెలిసిన వారు, బంధువుల ఇండ్లలో ఆరా తీశారు. గురువారం రాత్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. శుక్రవారం ఉదయం గంపలపల్లి బావిలో మృతదేహం కనిపించడంతో కుటుంబ సభ్యులు చూసి, శంకరవ్వగా గుర్తించారు. కూతురు అప్పని మంగవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పురుగుల మందు తాగి ఒకరు..

హాజీపూర్, జూన్ 6 : మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ముల్కల్ల గ్రామంలోని వాగొడ్డుపల్లెకు చెందిన పెట్టం మల్లయ్య (68) గురువారం రాత్రి పురుగుల మందు ఆత్మహత్య చేసుకున్నాడని హాజీపూర్ ఎస్ఐ స్వరూప్ రాజ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మల్లయ్య అతడి భార్య మల్లక్కను పక్కింటికి చెందిన అమ్మక్క, వారి కుటుంబ సభ్యులు పాతగొడవలను దృష్టిలో పెట్టుకొని తిట్టడంతో పాటు కొట్టారు. దీంతో మనస్థాపం చెందిన మలయ్య ఇంటి వెనుకాల ఉన్న కొట్టంలోని పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో గురువారం రాత్రి మృతి చెందాడు. భార్య మల్లక్క ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సైబర్ వలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

మందమర్రి, జూన్ 6 : సైబర్ కేటుగాళ్ల బారినపడిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి రూ.2.30 లక్షలు పోగొట్టుకున్న సంఘటన మందమర్రి పట్టణంలో శుక్రవారం చోటు చేసుకున్నది. పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పని చేస్తున్న మందమర్రి పట్టణానికి చెందిన యువతి కొంతకాలంగా సెలవుల్లో ఇంట్లోనే ఉంటున్నది. వర్క్ ఫ్రం హోం ఆన్‌లైన్ జాబ్ గురించి చూస్తుండగా, సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ద్వారా పరిచయమైన సైబర్ నేరస్తుడు తక్కువ కాలంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చని ఆశ కల్పించారు. టాస్కులు చేయడం ద్వారా డబ్బు సంపాదించవచ్చని తెలిపి, మొదట కొంత లాభం చూపించారు. దీంతో నమ్మిన యువతి టాస్కుల పేరిట సైబర్ నేరస్తుల చేతిలో పడి రూ.2.30 లక్షలు పోగొట్టుకున్నది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## చిన్నారి తల్లిదండ్రులకు అప్పగింత

మందమర్రి, జూన్ 6 : మందమర్రి పట్టణంలో శుక్రవారం తప్పిపోయిన మూడేళ్ల చిన్నారిని పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని ఒకటో జోన్ సీఎస్ఐ చర్చి సమీప కాలనీకి చెందిన పచ్చిక జమున-రాజు దంపతుల కూతురు ఆరాధ్య ఇంటి ఎదుట ఆడుకుంటూ తప్పిపోయింది. మార్కెట్ సమీపంలోని సాయిబాబా ఆలయం వద్దకు చేరింది. గమనించిన స్థానికులు వివరాలు అడిగేందుకు ప్రత్నించగా, చిన్నారి తెలుపలేదు. డయల్ 100కు సమాచారం అందించారు. బ్లూకోర్ట్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, చిరంజీవి చిన్నారిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. సోషల్ మీడియాలో వివరాల కోసం ఆరా తీశారు. తల్లిదండ్రులు సాయంత్రం రావడంతో ఆరాధ్యను అప్పగించారు.

## ఒకరి రిమాండ్

బెజ్జూర్, జూన్ 6 : బొగడగూడకు చెందిన గోమాస నారాయణకు సిర్పూర్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్ఐ ప్రవీణ్ పుక్రవారం తెలిపారు. నారాయణ గురువారం పోలీసులతో దురుసుగా మాట్లాడినట్లు, దానిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం కోర్టుకు తరలించగా, రిమాండ్ విధించినట్లు తెలిపారు. ఆయనను ఆసిఫాబాద్ సబ్ జైలుకు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## తిమ్మాపూర్‌లో అగ్నిప్రమాదం

జన్నారం, జూన్ 6 : తిమ్మాపూర్ గ్రామంలో జునుగూరు వెంకటేశ్‌కు చెందిన షెడ్డు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని కాలిపోయింది. అందులో ఉన్న మల్బారి, వేప కర్రలు పూర్తిగా బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో ఎంత నష్టం జరిగిందని అంచనా వేయనున్నట్లు ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

జన్నారం, జూన్ 6 : కిష్టాపూర్ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్ఐ అనూష తెలిపారు. డ్రైవర్ గుంపుల శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు, ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పేరొకన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## డీఎఫ్‌వోను కలిసిన ఎస్పీ

ఆసిఫాబాద్ టౌన్, జూన్ 6 : నూతనంగా కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ శుక్రవారం జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో నీరాజ్ కుమార్ టిబ్రేవాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్కను అందజేశారు. అనంతరం పలు అంశాల గురించి చర్చించారు.

## రక్షణ సూత్రాలు పాటించాలి

శ్రీరాంపూర్, జూన్ 6 : గనుల్లో ప్రమాదాల నివారణకు అందరూ రక్షణ సూత్రాలు పాటించాలని శ్రీరాంపూర్ జీఎం ఎం శ్రీనివాస్ సూచించారు. శ్రీరాంపూర్ ఆర్కే 7 గనిపై శుక్రవారం ఏర్పాటు చేసిన ఫాటల్ ఫ్రీ జూన్‌పై ప్రత్యేక భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ఏజెంట్ కుర్మ రాజేందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ విజయ్‌కుమార్, గని మేనేజర జంగిల్ తిరుపతి, గని సేఫ్టీ ఆఫీసర్ సంతోష్‌రావు, సీనియర్ పీవో సంతన్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి సారయ్య పాల్గొన్నారు.

## అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగానికి ఎంపిక

దండేపల్లి, జూన్ 6 : దండేపల్లి మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన వేల్పుల పవన్ కల్యాణ్ కోల్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ప్రాథమిక, ఉన్నత విద్యాభ్యాసం స్థానిక తాళ్లపేటలోనే పూర్తిచేశాడు. ఐఐటీ బనారస్ హిందూ యూనివర్సిటీ(బీహెచ్‌యూ)లో పూర్తిచేశాడు. అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగానికి ఎంపికవడంపై గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.